# దేశాన్ని పాలించే భావి పౌరులం బ్రదర్

రాజ్యలక్ష్మి కొలాస్కర్

కాలేజీ ఆవరణ యూనివర్శరీ సెలబ్రేషన్స్ కారణంగా కళకళలాడుతోంది. ఆవరణ నిండుగా అలంకరించిన రంగు రంగుల జెండాలు చిరుగాలికి రెపరెపలాడుతున్నాయి. ఒకరితో ఒకరు పోటీ పడి ముస్తాబైన అమ్మాయిలు చిరునవ్వులు చిందిస్తూ అటూ ఇటూ తిరుగుతున్నారు. వాళ్ళని కళ్ళతోనే వెంటాడుతూ రకరకాల కామెంట్లు విసుర్తున్న అబ్బాయిలు. అందంగా అలంకరించిన స్టేజి. వుత్సాహం పరవళ్ళు తొక్కుతోంది. లౌడ్‌స్పీకర్ లోంచి విప్లవశంఖంలోని పాట గట్టిగా వినపడుతోంది.

కొంత మంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు.
కళలన్నా కవితన్నా వీళ్ళకి మక్కెదురు
గోలచేసి అరవడమే వీళ్ళెరుగుదురు
కలిమి తరగతికి చెందిన అవగుణాల కుప్పలు
మొద్దు రాతిచిప్పలు నూతిలోని కప్పలు
తాతగారి బామ్మగారి భావాంధ దాసులు
నేటి నిజం చూడలేని కీటకసన్యాసులు
కొంతమంది యువకులు ముందుయుగం దూతలు
పావన నవ జీవన బృందావన నిర్మాతలు
స్వార్థానికి లొంగిపోయి ఆశయాలు అయ్యారు.
బానిస పంథాలను తలవంచి అనుకరించరు
పోనీ.అని అన్యాయపు పోకడలు సహించరు
వారికి మా ఆహ్వానం వారికి మా లాల్ సలాం.

**కృష్ణుడిపై విరహావేశంతో రోషరూపము దాల్చిన నేత్రాలతో అలక అభినయిస్తున్న రంజని ఒక్కసారి ఉలిక్కిపడింది. సింగరాజు గురిచూసి విసిరిన కాగితం రాకెట్‌లా వెళ్ళి ఆమె గుండెలకు తగిలి క్రింద పడింది.**

పాట ముగిసేసరికి చీఫ్‌గెస్టు, ప్రిన్సిపాల్, స్టూడెంటు లీడర్లు వేదికనలంకరించారు. ఆడియెన్సుకోసం వేసిన కుర్చీలు నిండిపోగా మిగిలిన స్టూడెంట్లు గుంపులుగుంపులుగా కుర్చీల వెనుకగా నిలబడి వున్నారు. బాబూరావు, విశ్వనాథం, బసవరావు, సింగరాజు ఎప్పటిలాగే కట్టకట్టుకున్నట్లు ఒకచోటనిలబడ్డారు. వీళ్ళకి కాలేజీలో దుష్ట చతుష్టయం అని పేరు.

ఆ పేరు సార్థకం చేసుకోవటానికి శాయశక్తులా పాటు పడుతుంటారు వాళ్ళు.

ప్రిన్సిపాల్ లేచి మైక్ ముందు నిలబడి గొంతు సవరించుకున్నాడు. వెంటనే బాబూరావు గట్టిగా సకిలించాడు.

"మైడియర్ యంగ్ ఫ్రెండ్స్" ప్రిన్సిపాల్ సంబోధించగానే సింగరాజు గట్టిగా గుడ్లగూబలా అరిచాడు. ప్రేక్షకులలో నుంచి నవ్వులు. ప్రిన్సిపాల్ ముఖం చిన్నబోయింది. తప్పదు కాబట్టి స్పీచ్ కంటిన్యూ చేశాడు.

ఒక అయిదు నిమిషాలయ్యేసరికి సింగరాజుకి విసుగొచ్చేసింది. ఒరేయ్ ఎంతసేపీ అక్కుపక్షిగోల! కొట్టండ్రా చప్పట్లు అంటూ చుట్టుపక్కల వున్న విద్యార్థులందరికీ సిగ్నలిచ్చారు. వాళ్ళందరూ లయబద్ధంగా చప్పట్లు కొట్టసాగారు. చేసేది లేక ప్రిన్సిపాల్ చీఫ్ గెస్టుని మాట్లాడవలసిందిగా ఆహ్వానించి కూర్చున్నారు.

చీఫ్ గెస్టు లేచి ప్రసంగించసాగాడు.

"ఎవడ్రా వీడు?" బసవ రావు మిత్రుల్నడిగాడు.

"ఎవరైతే ఏం గాని పరీక్షలు దగ్గరకొస్తున్నాయి కదా ముందు సంగతి ఆలోచించారిరా! ఏమిటీసారి ప్రోగ్రాం?" విశ్వనాథం సింగరాజువైపు తిరిగి అడిగాడు. విశ్వనాథం తండ్రి మధ్య తరగతి కుటుంబీకుడు. ఆయన తన పిల్లలందరికీ వార్నింగిచ్చాడు. ఎక్కడా డింకీ కొట్టకుండా వున్నంత కాలమే మిమ్మల్ని చదివించేది అలాకాని నాడు ఇంట్లోంచి వెళ్ళగొట్టెయ్యటమే! అందుకే పాపం పరీక్షల గురించి అప్పుడప్పుడు వర్రీ అవుతుంటాడు.

సింగరాజు ప్లాన్ వివరించాడు "ఏముందిరా సింపుల్ బట్ నావెల్. మనలో ఒకడు కాంపౌండ్‌వాల్ బయట గైడుతో సిద్ధంగా నిల్చుంటాడు. లోన పరీక్ష హాలులోవున్న ముగ్గురు కిటికీకి దగ్గరగా వున్నావారు, క్వశ్చన్ పేపరు రాగానే దాన్ని వుండగా చేసి బయటకి విసురు తాము. బయట వున్నవారు నాలుగయిదు ప్రశ్నలకి జవాబుల్ని గైడ్లోంచి చింపుకొని అనువైన చోట దాచుకుని లోనకొస్తాడు. పరీక్ష మొదలయిన అరగంట వరకు ప్రవేశం వుంటుంది కదా! లోనకొచ్చాక పరస్పర సహాయం! ఎలా వుందీసారి అయిడియా? క్రిందటిసారి కన్నా సింపుల్‌గా లేదూ!"

"బాగానే వుందనుకో! కాని....?" బాబూరావు ముఖంలో సందేహం.

"ఇంకా కాని ఏమిట్రా శకునపక్షి?"

"గైడ్లో మనక్కావలసిన ప్రశ్నలు అంతతేలిగ్గా అరగంటలోపు కనబడతాయంటావా? అసలు మనకి ఏ ప్రశ్న ఏ చాప్టర్లో వుందో తెలిసి చావదుకదా?"

"ఆ సంగతి నేను ఆలోచించనేలేదురా!" సింగరాజు తలపంకించాడు.

"అదేదో త్వరగా ఆలోచించరా బాబూ! ఈసారి నేను పరీక్ష పాసయితీరాలి" బాబూరావు వేడుకున్నాడు.

"ఏమిట్రా అంత అర్జెన్సీ" జనతారావు కుతూహలంగా అడిగాడు.

"ఓ మంచి సంబంధం రెడీగా వుంది బ్రదర్! లక్షరూపాయల కట్నం. ఓ ప్రైవేటు బాంక్‌లో ఆఫీసర్‌గా వుద్యోగం కూడా వేయిస్తారన్నాడు కాబోయే మామగారు. వచ్చిన చిక్కల్లా పరీక్ష పాసవటం" గర్వంగా చెప్పాడు బాబూరావు. మిగిలిన ముగ్గురూ అతని వంక అసూయగా చూశారు.

సింగరాజు సీరియస్‌గా ఆలోచిస్తున్నట్లు బుర్రగోక్కోసాగాడు.

"హైస్కూల్లోలాగా మనకీ ఆటోమేటిక్ ప్రమోషన్ పెట్టి ఏడవకూడదూ! వెధవలకి బుర్రవుండదు"

బసవరావు విసుక్కున్నాడు.

మైక్‌లోంచి ప్రకటన వినపడింది "ఇప్పుడు కుమారి రంజని కూచిపూడి నృత్యం భామాకలాపం" మిత్రులందరూ తాత్కాలికంగా పరీక్షల సంగతి మర్చిపోయి హుషారుగా వేదిక వంక చూడసాగారు.

రంజని ముగ్ధమనోహరంగా అలంకరించుకుని స్టేజి మీదికి వచ్చింది. ఆమె ఆరేళ్ళుగా కూచిపూడి నృత్యాన్ని అభ్యసిస్తోంది. మంచి ప్రావీణ్యత సంపాదించింది. కాని కాలేజీలో మాత్రం ఎప్పుడూ డాన్స్ చెయ్యడానికి ఒప్పుకోలేదు. నృత్యాన్ని మంచి కళగా గుర్తించి, గౌరవించి ఆనందించే రసహృదయం కాలేజీ విద్యార్థులలో చాలా కొద్ది మందికే ఉంటుందని మిగిలిన వారంతా మరేదో చీప్ థ్రిల్ కోసం మాత్రమే నాట్యాన్ని చేస్తారని ఆమె

ఉద్దేశ్యం, కో ఎడ్యుకేషన్ కాలేజీలో ముదేళ్ళుగా చదువుతున్న రంజని అనేకమంది స్టూడెంట్స్ ఆడపిల్లల విషయంలో ప్రవర్తించే తీరుని గమనించగా ఏర్పడిన ఉద్దేశ్యమది. కాని ఈ సంవత్సరం కాలేజీ సెక్రటరీ ఆమెను ఎంతో ప్రాధేయపడి ఒప్పించాడు. ఏ అల్లరి జరక్కుండా జాగ్రత్తలు తీసుకుంటానని ఎన్నో విధాలుగా నచ్చ చెప్పిన మీదట అంగీకరించింది. ఇచ్చిన మాట ప్రకారం సెక్రటరీ కొంచెం అల్లరిమూకగా పేరుపడ్డ గాంగు అందరికీ ఏ గొడవా వెయ్యొద్దని వార్నింగిచ్చా రు. సింగరాజు గ్రూపుక్కూడా! కాని సింగరాజుకి సెక్రటరీమీద పీకలవరకూ కోపం. కాలేజీ ఎన్నికలలో పోటీచేసి బోలెడంత డబ్బు గుప్పించి కూడా ఎన్నికవలేకపోయాడు సింగరాజు. రంజనిని అల్లరిపెడితే సెక్రటరీ మీద కొంత వరకైనా పగసాధించవచ్చునను కున్నాడు. అందుకు పూర్తిగా సన్నద్ధుడయి వచ్చాడు.

రంజని మనోరంజకంగా నృత్యం చేస్తోంది. ఎంతకూరాని కృష్ణుడిపై విరహావేశంతో రోషారుణిమ



దార్చిన నే(త్రాలతో అలకనభినయిస్తున్న రంజని ఒక్కసారి ఉలిక్కిపడింది. సింగరాజు గురిమాసి విసిరిన కాగితం రాకెట్ సూటిగా వెళ్ళి ఆమె గుండెలకు తగిలి కిందపడింది. వెంటనే మరొకటి. (పేక్షకులలో నుంచి నవ్వులు ఈలలు, ఒన్సుమోర్ అని కేకలు. రంజని ఒక్క క్షణం కర్తవ్య విమూఢురాలిలా నిలబడింది. మరుక్షణం గిరుక్కున వెనక్కి తిరిగి స్టేజి దిగిపోయింది.

స్టేజి వెనుక కొంతసేపు కన్ఫ్యూజన్ చివరికి తరువాతి (పో(గాం (పకటించారు. షేక్స్పియర్ (డామా నుంచి ఒకయాక్ట్

"బోర్! పదండిరా పోదాం!" దుష్టచతుష్టయం బయటపడింది.

"ఏం చేద్దాంరా ఇప్పుడు!"

బాబూరావు వాచీచూసుకున్నాడు. సంతోష్‌లో మంచి పిక్చరుంది రా! ఇంకా టైముందిగా పోదామా!" అందరూ ఒప్పుకున్నారు. బస్టాండులోకెళ్లి నిల్చున్నారు. అయిదు నిమిషాల్లో బస్సు వచ్చింది. ఎక్కేశారు.

"టిక్కెట్ సార్" కండక్టరు వచ్చాడు. "పాస్" నలుగురూ ఒకసారి కోరస్‌గా అరిచారు. నిజానికి ఒక్కళ్ళ దగ్గరా పాస్ లేదు.

"చూపించండి సార్"

"తీస్తాన్‌లేవోయ్! నీవు ముందుకెళ్ళి టిక్కెట్లివ్వు" సింగరాజు ఆజ్ఞాపించాడు.

"త్వరగా తియ్యండిసర్" కండక్టర్ తొందర చేశాడు.

"తీస్తాని చెప్పాను కదా! పాస్ ఫైయిల్లో వుంది. బస్ కదుల్తోంటే ఎలా తియ్యాలి? విడమంటావా?"

ఇలా బస్సుల్లో ఆడుకోవటానికే ఎప్పుడూ ఫైళ్ళు పుచ్చుకుని తిరుగుతుంటారు. పాస్ కొనటానికి డబ్బుల్లేక కాదు. నెలనెలా పాస్‌కని తల్లిదం(డుల దగ్గర్నుంచి (కమం తప్పకుండా డబ్బులు వసూలు చేస్తూనే వుంటారు. కాని పాసె కొని (పయాణం చేస్తే అందులో (థిల్ ఏముం టుంది?

కండక్టరు మరి మాట్లాడకుండా ముందుకి కదిలాడు. గట్టిగా అడిగితే ఫలితాలు ఏ విధంగా వుండచ్చో ఊహించగలడు. మరీ పొగరుబోతులయితే ముందు వాగ్యుద్ధం తరువాత ముష్టియుద్ధం ఆ పైన బస్సుల్ని రాళ్ళువేసి కొట్టడం, తగలబెట్టడం. ఆ నష్టం ముందు ఈ టిక్కెట్లు ఏ పాటి?

రెండు స్టేజీలు దాటాక లేడీస్ సీటులో వున్న ఇద్దరాడవాళ్ళు లేచారు. ముందు ఆడవాళ్ళు నిలబడివున్నా, క్షణం ఆలస్యం చెయ్యకుండా ఆసీటుమీదికి లంఘించారు. బాబూరావు, విశ్వనాథం, వాళ్ళిద్దరి మధ్య సింగరాజు సర్దుకున్నాడు. బసవరావు ముందుకంటూ వచ్చి ఒదిగి ఒదిగి ఇరుక్కుని నిలబడ్డ ఆడవాళ్ళమీద పడిపోతూ నిలబడి సీట్లో కూర్చున్న స్నేహితులతో కబుర్లు కంటిన్యూచేశాడు. బస్సు కదిలింది. ఆ జెర్కికి చిన్ని పాపని ఎత్తుకుని నిల్చున్న ఒకావిడ బాలెన్స్ తప్పి కిందపడబోయింది. వెనుక నిల్చున్నవాళ్ళు పట్టుకుని పడకుండా ఆపారు. ఆవిడ అవస్థచూసి బాబూరావు కిసుక్కున నవ్వాడు. విశ్వనాథం శృతి కలిపాడు. వీళ్ళ వరస చూసి నిలబడలేక కిందే చతికిలబడి కూర్చున్న ఓ ముసలమ్మకి ఒళ్ళు మండిపోయింది.

"ఆడోళ్ళ సీట్లో కూచుంది కాక సిగ్గులేకుండా నవ్వుతుం(డు. సూడు ఇగో కాస్తంత నువ్వయినా చెప్పరాదు లేవమని పిలదాన్నెత్తుకొని ఆడకూతురు నిల్చుంటే ఎట్టా కూసున్నారో చూడు దిమ్మెసెమార్లా?"


కండక్టరు మాట్లడలేదు. మాట్లాడి (పయోజనం లేదని తెలుసు.

"ముసలమ్మ మాటలకి సింగరాజుకి తిక్కరేగింది. "ఇదిగో ముసల్దానా! పిచ్చిపిచ్చిగా వాగబాకు— బస్సు ఆడోళ్ళ బాబుసొమ్ముకాదు. పిలగాణ్ణెత్తుకుని నిలబడలేకపోతే ఆటోలో పోవాలి. బస్సెక్కమని మిమ్మల్లెవర్ని బతిమాలలేదు కదా!"

"చూడండి మిస్టర్! అనవసరంగా మాటలు మీరకండి. మిమ్మల్ని లేవమని వేడగలేదుగా ఆటోలో పొమ్మని సలహా చెప్పటానికి! మీరేకూర్చోండి. ఈ కాస్తదూరం నిల్చుంటే నా కాళ్ళు విరిగిపోవు" అసహ్యంగా వాళ్ళవంక చూసి కఠినంగా అందావిడ.

సింగరాజుకేమనాలో తోచలేదు. కానీ సీట్లోంచి లేవ లేదు. బస్సుకి సడెన్ (బేక్ వేశాడు (డైవరు. అదే అదనుగా తనముందున్న స్త్రీపై పూర్తిగా పడిపోయాడు బసవారావు. కంపరంగా ఒక్కతోపుతోసిందావిడ. "బాబూ! నాకు పెళ్ళయింది. ఇద్దరు పిల్లలున్నారు. నామీద ఎందుకు పడతావు. కళ్ళు నెత్తిమీదనుంచి కిందకి దించుకొని (పవర్తించడం నేర్చుకో. అంత ఆడపిచ్చితో వస్తోంటే బజారు రకాల్నెవర్నైనా చూసుకో! మా లాంటి వాళ్ళ (పాణాలెందుకు తీస్తారు! ఛీ! ఛీ! ఈ సిటీ బస్సుల్లో (పయాణం చెయ్యడం మరీ రోజురోజుకీ నరకంలా

గొప్పలు






## విషాదం

"నాథం. అదేంటి? అయ్యో అయ్యో! ముందు మూడు పళ్ళూ వూడిపోయాయేం?" విస్తుబోతూ గుర్నాథాన్ని అడిగాడు రామేశం.

"ఏం చెప్పమంటావ్? నిన్న మా ఆవిడ చేసిన మైసూర్‌పాక్ తిన్న ఫలితం ఇది" విచారంగా చెప్పాడు.

"మరి అంత రాయిలా వుంటే తింటం ఎందుకని, తిననని చెప్పక పోయావ్?"

"పిచ్చివాడా. తింటే రాలిన పళ్ళు మూడే. తినని చెప్పి వుంటే ముప్పయి ఆరు రాలి పోయేవి" విషాదంగా చెప్పాడు.

ఐ.వి.శర్మ (నరసరావు పేట)

తయారవుతోంది. ఆవిడ గట్టిగా అందరికీ వినపడేలా అంది. ఆవిడకి వంతగా చాలా కంఠాలు కోపంగా ఏమేమో అంటున్నాయి. వాతావరణం అనుకూలంగా వున్నట్టు లేదనుకుని నలుగురూ కుక్కిన పేనుల్లా వుండిపోయారు. స్టాప్ రాగానే దిగిపోయారు. సిగరెట్లు వెలిగించి థియేటర్ ఆవరణలోకి నడిచారు. ఆట్టే రష్‌గా లేదు. టిక్కెట్స్ తీసుకుని పోస్టర్లు చూస్తూ అటూ ఇటూ తిరుగుతున్నారు.

సెడెన్‌గా బాబూరావు చిన్న కేకపెట్టాడు "గురూ! అటుచూడు" అందరూ అతను చూపించిన వేపు తిరిగారు. అయిదారుగురు అమ్మాయిలు గుంపుగా థియేటర్ ఆవరణలోకి (పవేశించారు.

బాబూరావు అన్నాడు "గురూ! అందులో గులాబీ రంగు పంజాబీ (డెస్ వేసుకుంది చూడు అది మొన్న బస్సులో నన్ను చెంపదెబ్బకొట్టింది. తెగ తిట్టింది కూడా!"

"ఆ..." ముగ్గురూ ముక్తకంఠంతో ఆశ్చర్యపోయారు. ఒక ఆడపిల్ల తిట్టటమా! కొట్టటం కూడానా! దానికెన్ని గుండెలు! పగతీర్చుకోవల్సిందే! ముందు సంగతి చెప్పు!"

"పెద్ద సంగతేమిలేదుగురూ! బస్సు కాస్త రష్‌గా వుంది. అందుకని సరాసరి ముందుకెళిపోయి లేడీస్‌లో నిల్చున్నా! ఆ రష్‌లో పొరపాట్న మనచెయ్యి దీని నడుం మీదికి పోయింది. ఆ తరువాత ఇంకాస్త పైకి "బాబురావు కన్నుగీటాడు" అంతే! దీని సొమ్మంతా పోయినట్లు లాగి లెంపకాయ కొట్టింది. ఇంగ్లీషులో ఉన్న తిట్లన్నీ తిట్టేసింది. సంఖ్యాబలం లేదు కదాని నోర్మూసుకుని వచ్చేశా!

సింగరాజు ఆ అవమానం తనకే జరిగినట్లు ఆవేశ పడిపోయాడు. ఆ(ఫ్టాల్ ఆడదానికి ఇంత పొగరా! ఇంకెప్పుడూ ఇలా (పవర్తించకుండా గట్టిగా బుద్ధిచెప్పాలి. తీ(వంగా ఆలోచించసాగాడు. అయిదునిమిషాల్లో ప్లాన్ వేశాడు. స్నేహితులందరికీ తన ప్లాన్ వివరించాడు. ఆ

సరికి పంజాబీ డ్రెస్ అమ్మాయి టిక్కట్లు తీసుకుని తన స్నేహితురాళ్ళ దగ్గరికి వచ్చింది. అందరూ కలిసి ఎంట్రెన్స్ వైపుకి దారితీశారు. సింగరాజు ప్లాన్ అమలులో పెట్టటాన్కి సిగ్నల్ ఇచ్చాడు. బసవారావు కాజువల్‌గా నడుచుకుంటూ అమ్మాయిల గుంపు వెనక్కి వెళ్ళాడు. అందులో పంజాబీ డ్రెస్ అమ్మాయి దగ్గరకి వెళ్ళి ఒక్కవుదుట్న ఆమె దుప్పట్ట లాగేశాడు. అనుకోని ఈ సంఘటనకి వాళ్ళందరికీ షాక్ తగిలినట్టయింది. ఆ అమ్మాయి ఒక్క క్షణం దిక్కవచ్చిపోయి నట్టయింది. మరుక్షణం తేరుకుని రెండుచేతులు గుండెపై కప్పుకుని "ఏయ్ ఫూల్" అని కేకేస్తూ బసవరావుని వెంబడించసాగింది. థియేటర్ లోకి వెళ్ళబోతున్న వాళ్ళు చాలామంది ఆగిపోయి కుతూహలంగా వినోదాన్ని తిలకించసాగారు.

బసవరావు ఆ అమ్మాయి వైపు తిరిగివెకిలిగా నవ్వి దుప్పట్టాని గాల్లోకి ఎగరేశాడు. రెడీగా వున్న విశ్వనాథం దాన్ని పట్టుకున్నాడు. ఆ అమ్మాయి విశ్వనాథం దగ్గరకి వెళ్ళింది. అతను దాన్ని బాబురావుకి పాస్ చేశాడు. బాబూరావుదాన్ని మెడలో మఫ్లర్‌లా చుట్టుకుని ఆ అమ్మాయికి కన్నుకొట్టాడు. సింగరాజు అతని పక్కనే చేతులు ఫాంటు జేబుల్లో పెట్టుకుని విలాసంగా మాస్తూనించున్నాడు. ఆ అమ్మాయి బాబూరావు దగ్గరికొచ్చింది. వెంటనే అతన్ని గుర్తుపట్టి కోపంగా అంది "బస్సులో జరిగిన అవమానం చాల్లేదా? ఈసారి చెప్పుదెబ్బ కూడా రుచి చూడాలని వుందా"?

"చెప్పు దెబ్బలు కాదు బేబీ! నీ పాలబుగ్గల రుచి చూడాలని వుంది"

"షటప్ యూ ఫూల్! ఎవరితో మాట్లాడుతున్నావో తెలియకుండా ఇష్టమొచ్చినట్లు పేలకు. ముందు నా దుప్పట్టా ఇవ్వు."

సింగరాజు కూనిరాగం అందుకున్నాడు.

అందాలుకనువిందుచేస్తుంటే
నీ అందాలు కనువిందుచేస్తుంటే
ఎదలోన పులకింత రాదా రాదా

సింగరాజుని చూద్దేసేలా చూసి మళ్ళీ బాబూరావుని అడిగింది. బాబూరావు ఆపద్బాంధవుడిలా పోజుపెట్టి అన్నాడు. "సరే! ఇచ్చేస్తాను. కాని రాత్రికి రూమ్‌కి వస్తావా! ఒక్కగంట చాలు"

ఆ అమ్మాయి చెయ్యి విసురుగా గాల్లోకి లేచింది. బాబూరావు చెంప పగలగొట్టటాన్కి. సింగరాజు గబుక్కున ఆ చేతిని పట్టుకున్నాడు. ఒక్క విసురులో చేతిని వదిలించుకుంది. "మీరు మర్యాదగా చెప్తే తలకెక్కదు. తగిన శాస్తి ఇప్పుడే చేస్తాను" గిరుక్కున వెనక్కి తిరిగి తన స్నేహితురాళ్ళ దగ్గర కెళ్ళి వాళ్ళతో రెండు మాటలు చెప్పింది. అందరూ లోనికి నడిచారు. వాళ్ళ వెనుకే సింగరాజు ప్రభృతులు. వాళ్ళ వెనుక ప్రేక్షక మహాశయులు. ఆ అమ్మాయి సరాసరి ఆ థియేటర్ మేనేజర్ రూమ్‌లోకి నడిచింది. అది చూసి మిత్రులు నలుగురు విరగబడి నవ్వుకున్నారు.

"పిచ్చిపిల్ల పాపం మానేజర్ సహాయం చేస్తాడనుకుంటుంది. వారికి తెలియదు. మనతో అనవసరంగా గొడవ పెట్టుకుంటే రేపటినల్లా థియేటర్‌ని ఏ ఇటుక్కి ఆ ఇటుక పీకి పెడతామని"

మేనేజర్ బయటికి వస్తాడేమో అతనితో ఏవిధంగా వాదన పెంచుకోవాలో సమాలోచించుకోసాగారు. మహోత్సాహంగా చర్చించుకుంటున్న వాళ్ళకి పోలీసు జీప్ రావటం, అందులోంచి ఆరుగురు పోలీసులుదిగితమవైపే రావటం కన్పించనే లేదు.

అంతవరకూ అత్యంత వుత్సాహంగా తిలకిస్తున్న జనమంతా పోలీసుల్ని చూడగానే చల్లగా తలోపక్కకి జారుకున్నారు. పోలీసులు తిన్నగా వచ్చి వాళ్ళని చుట్టుముట్టారు. అంత మంది పోలీసుల్నిచూసి వాళ్ళకి మతిపోయాయి. ఒక పోలీసు అన్నాడు

"పదండ్రా!" నలుగురికీ గుండెలు గుబగుబలాడుతున్నాయి.

అయినా బింకంగా కన్పించాలని చూస్తున్నారు. సింగరాజు వంక మిగిలిన ముగ్గురూ ఆశగా చూశారు.

అతడికీ దడగానే వుంది. అయినా తన మిత్రుల ముందు తేలికయిపోవటం ఇష్టంలేక ధయిర్యం నటిస్తూ అన్నాడు.

"మర్యాదగా మాట్లాడు ఎక్కడికి రావాలి? ఎందుకు రావాలి?"

పోలీసు అతనిడొక్కలో లాఠీతో గట్టిగా పొడిచాడు "నోర్మూసుకుని పదబే! వివరాలన్నీ స్టేషన్లో విందువులే" సింగరాజు బాధతో మూలుగుతూ డొక్కపట్టుకున్నాడు. మారుమాట్లాడకుండా పోలీసులతో వెళ్ళటాన్కి సిద్ధమయ్యాడు. అతనితోపాటే మిగిలిన ముగ్గురూ! ఇంతలో ఒక పోలీసు మానేజర్ రూమ్‌లోకి వెళ్ళి ఆ అమ్మాయితో తిరిగి వచ్చాడు "అమ్మాయిగారూ! వీళ్ళేకదండీ!" వినయంగా అడిగాడు.

"అవును వీళ్ళే! బాగానే గుర్తుపట్టారే!"

"గుర్తులన్నీ ఫోనులో బాగాచెప్పారు గదండమ్మా! మేం చెప్తామమ్మా! ఇక జన్మలో ఈళ్ళు మీజోలికే కాదు ఏ ఆడపిల్ల జోలికి పోకుండా బుద్ధిచెప్తాం".

"అలాగే! ఆ ఇడియెట్ దగ్గర్నుంచి నాదుపట్టా తీసుకుని ఇస్తారా?"

పోలీసు సహాయం అక్కర్లేకుండానే బాబూరావు గబగబ మెడలోనుంచి దుపట్టా తీసి అతని కిచ్చాడు. పోలీసు అతన్ని కూడా ఒకపోటుపొడిచి ఆ దుపట్టాని ఆ అమ్మాయికి అత్యంత మర్యాదగా అందించాడు. అది తీసుకుని థ్యాంక్స్ చెప్పి మహారాణిలా నడుచుకుంటూ తన ఫ్రెండ్స్ దగ్గరకెళ్ళింది. వాళ్ళందరూ కలిసి థియేటర్‌లోనికి వెళ్ళిపోయారు.

పోలీసు స్టేషన్లో నలుగుర్నీ చిత్తుగా తన్నారు. పైకి దెబ్బలు కనపడకుండా ఎముకలన్నీ కుళ్ళబొడిచారు. ఆ సన్మానం జరుగుతున్నపుడే వాళ్ళకి వివరాలన్నీ తెలిసాయి. ఆ అమ్మాయి డిప్యూటీ పోలీసు కమిషనర్ కూతురు. సామాన్యంగా ఆమె తన ఈ హోదాని వాడుకోదు. కాని వీళ్ళు ఓపెన్సీ అనేదే లేకుండా ప్రవర్తించటంతో గత్యంతరం లేక మేనేజర్ రూమ్‌లోకి వెళ్ళి దగ్గర్లో వున్న పోలీసు స్టేషనుకి ఫోనుచేసి విషయమంతా చెప్పి ముగ్గురినీ వివరంగా వర్ణించింది.

నలుగురినీ తల్లిదండ్రుల అడ్రసులు తీసుకుని లాకప్‌లో పడేసారు. రెండు మూడు గంటల వరకూ ఎవరికీ మాట్లాడటానికి కూడా మాటరాలేదు. విశ్వనాథం భయంగా భయంగా అన్నాడు. "ఒరేయ్! ఇంతటితో ఒదులుతారంటావా? కేసు బనాయిస్తారేమో! మా నాన్న నన్ను చంపేస్తాడ్రా!"

బసవరావు కచ్చగా అన్నాడు "అంతా బాబూరావు వెధవ మూలంగానే" పట్టుకోక పట్టుకోక కమీషనరు కూతుర్నే పట్టుకోవాలా?

"కమిషనరు కూతురని నేను కలకన్నానేంట్రా ఇంతవరకు ఎంతమంది అమ్మాయిల్ని ఇంతకంటే ఎక్కువగా ఏడ్పించలేదు? ఎప్పుడైనా ఇలా జరిగిందా అయినా రాజుగారు చెప్పిందానికి అందరూ సై అన్నాం. కదరా! దుపట్టా లాక్కు రమ్మంటే మూడో కాలుమీద బయల్దేరావు! కథ అడ్డం తిరిగేసరికి నన్నంటున్నావు"

"అసలు ఆ రోజు బస్సులో అంత ధయిర్యంగా నిన్ను కొట్టిందంటే ఏదో అండచూసుకునే అనే జ్ఞానం నీకుండాల్సింది. లేకపోతే ఇన్నాళ్ళుగా ఏ ఆడపిల్లయినా కొట్టడం మాటఉంచి కనీసం సమాధానమైనా చెప్పిందా!"

"ఒరేయ్! మీరు కరుచు కోకుండా నోరూ మూసుకుని కూర్చుంటారా! ఇది ఎవరి తప్పూకాదు. ఆపిల్ల కమిషనరు కూతురవటం మనఖర్మ అంతే! అన్ని రోజులూ మనవికావు" సింగరాజు వేదాంతం చెప్పాడు.

అందరూ దిగాలుగా ఆ పిల్ల కమిషనరు కూతురవనేలా అనుకుంటూ తమదురదృష్టాన్ని నిందించుకుంటూ, భవిష్యత్తులో ఏ అమ్మాయి నిరపాయకరమైందో కనుక్కోవటం ఎలా అని మధన పడుతూ మౌనంగా వుండిపోయారు. ఒక్కళ్ళకి కూడా తను చేసింది తప్పేమో! ఇన్నాళ్ళుగా బాధిస్తున్న ఇన్ని వందలమంది ఆడవాళ్ళ వుసురు ఈ విధంగా తగిలిందేమో అన్పించలేదు. పశ్చాత్తాపం కలగలేదు. ఇంకెప్పుడూ ఇలా చెయ్యకూడదు అని ఒక్కళ్ళూ అనుకోలేదు. *

